# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 121 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 29 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం

### మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం)

భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ రెండేళ్ల నుంచి ఫాంహౌస్‌లోనే ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఎక్కువ సీట్లు రాలేదని చెప్పారు. ఆ పార్టీ హయాంలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ సహకారంతోనే భాజపాకు 8 స్థానాలు వచ్చాయని చెప్పారు. ఉపాధిహామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం దారుణమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని.. రాహుల్ ప్రధాని అవుతారన్నారు. రాహుల్ ప్రధాని కాగానే ఉపాధి హామీకి మళ్లీ గాంధీజీ పేరు పెడతామని చెప్పారు.

## మల్కాజ్‌గిరిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



కాలనీ సంక్షేమ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం) మల్కాజ్‌గిరి అభివృద్ధిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని గోపాల్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉత్తమ్ నగర్ నుంచి జ్యోతి నగర్ వరకు ఉన్న వివిధ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గౌతమ్ నగర్ పరిసర ప్రాంతాల కాలనీవాసులు తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా బాక్స్ డ్రైన్లు, స్పీడ్ బ్రేకర్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ఆర్‌యూబి నిర్మాణం, త్రాగునీటి సమస్య, రైల్వే ఖాళీ స్థలాల్లో పార్కుల అభివృద్ధి, ఇంకుడు గుంతల నిర్మాణం, మ్యాన్‌హోల్స్‌పై మూతలు వేయడం, పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యల నివారణ, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి అంశాలను వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే కాలంలో మల్కాజ్‌గిరిని అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించారు. మల్కాజ్‌గిరి అభివృద్ధికి తాను చేసిన కృషిని వివరించారు. జెఎల్ఎస్ఎన్ నగర్‌లో దేవాదాయ భూముల్లో నివసిస్తున్న పేదలకు నోటీసులు జారీ చేయగా, కోర్టు ద్వారా స్టే తెప్పించానని తెలిపారు. గౌతమ్ నగర్ కాలనీవాసుల త్రాగునీటి సమస్య పరిష్కారానికి మహేంద్రహిల్స్‌లో రూ.15 కోట్ల వ్యయంతో 5 ఎంఎల్‌డీ వాటర్ రిజర్వాయర్ నిర్మిస్తున్నామని చెప్పారు.ఏఓసీ అదనపు 100 ఫీట్ల వెడల్పు రోడ్లను రూ.900 కోట్లతో నిర్మిస్తున్నామని తెలిపారు.గౌతమ్ నగర్ ఆర్‌యూబిని రూ.28 కోట్లతో, వాజ్పేయి నగర్ ఆర్‌యూవిని రూ.74 కోట్లతో ఒక ఇల్లు కోల్పోకుండా నిర్మిస్తున్నామని, ఏదైనా భూమి కోల్పోతే గజానికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సఫిల్‌గూడ ఆర్‌యూబి నిర్మాణం చేపడుతున్నామని అన్నారు.విద్యుత్ శాఖ ద్వారా రూ.42 కోట్ల వ్యయంతో 23 కిలోమీటర్ల మేర సింగిల్ ఫేజ్ నుంచి త్రీ ఫేజ్ కన్వర్షన్ చేసి, అదనంగా 72 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.ఆర్కే నగర్ బ్రిడ్జి వద్ద సబ్‌స్టేషన్ ప్రతిపాదన చేపట్టామని పేర్కొన్నారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌లో ఉన్న మీర్జల్‌గూడ 60 ఫీట్ల రోడ్డును ప్రజలకు అనుకూలంగా 33 ఫీట్ల రోడ్డుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.జీహెచ్ఎంసీ ద్వారా కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.నేరెడుమెట్‌లో రూ.1.43 కోట్లతో యూపీహెచ్‌సి నిర్మాణం జరుగుతోందని, అలాగే రూ.46 కోట్లతో కోర్టు భవనం నిర్మిస్తున్నామని చెప్పారు. రాధాకృష్ణ నగర్ (ఆర్కే నగర్)గా రైల్వే స్టేషన్ పేరు మార్పుకు కృషి చేశామని తెలిపారు.గౌతమ్ నగర్ మెయిన్ రోడ్డును సీఆర్ఎంపీ రోడ్డుగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.పలువురు స్థానిక యువకులు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు వారిని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు కన్నా గారిని ఎమ్మెల్యే పరామర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, మురుగేష్, ప్రభాకర్ గౌడ్, బైరు అనిల్, సిద్ధి రాములు, కిట్టు, నగేష్, హేమంత్ పటేల్, రాజశేఖర్ రెడ్డి, నర్సింగ్ రావు, అలాగే స్థానిక కాలనీవాసులు కృష్ణ కుమార్, నాగేశ్వరరావు, కిరణ్ పాట్నాయక్, వెంకటయ్య, శ్రీనివాస్, నూర్ అహ్మద్ అలీ, డేనియల్, మైసయ్య, సయ్యద్ జానీ, బబుల్ రెడ్డి, కెప్టెన్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.





## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్..

### ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం)


అసెంబ్లీకి హాజరుకావాలని భారాస అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నెల 29వ తేదీన ప్రారంభమయ్యే సమావేశాలకు తాను వస్తానని.. అధికార పక్షం ఎలాంటి ఎజెండాను ఖరారు చేస్తుందో చూసి ముందుకు వెళదామని పార్టీ నేతలతో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపై అటు అసెంబ్లీ సమావేశాల్లో, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో బలంగా పోరాటం చేస్తామని కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. కేసీఆర్ ఇటీవల మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా దీటుగా బదులిచ్చారు. తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. దీంతో.. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా ఉండే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం సానుకూలం:మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

### జీవో నెంబర్ 252 నిబంధనలను సవరించాలి


హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం)

తెలంగాణ రాష్ట్రంనూతన జివో నెంబర్ 252 ను సవరించి రంగారెడ్డి జిల్లా పరిధిలో మండలాలో ప్రధాన దినపత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్‌లు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం పాష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మీడియా చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్ల కోసం నూతనంగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 252 వల్ల రంగారెడ్డి జిల్లాలో ప్రధాన దినపత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్‌లు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళనకు గురవుతున్నారని చైర్మన్ శ్రీనివాస రెడ్డికి వివరించారు. రంగారెడ్డి జిల్లా సగానికి పైగా జిహెచ్ఎంసిలో విలీనం కావడమే కాగా, పెద్ద పెద్ద మండలాలను కలిగి మున్సిపాలిటీలు, రూరల్, అర్బన్ మండలాలు గా ఉన్నాయి.ప్రధాన పత్రికలలో ప్రతి మండలానికి ముగ్గురు నుంచి ఆరు మంది వరకు విలేకరులు వార్తా సేకరణ చేస్తున్నారు. నూతన జీవో వల్ల మండలానికి ఒక్కటే అక్రిడిటేషన్ విధానం వల్ల పనిచేసే జర్నలిస్టులకు అక్రీడేషన్ కార్డులు రాని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా గ్రామీణ నియోజకవర్గాల్లో ఐదు నుండి ఆరు మండలాలుగా ఆరు కార్డులు వస్తుండగా,గ్రేటర్ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం 85 శాతం ఒక్క శేరిలింగంపల్లి మండలం లోనే ఉండగా 7 వార్డులు పాత జీహెచ్ఎంసిలో ఉండగా తాజాగా 18 వార్డులు ఏర్పడ్డాయి.ఇక్కడ అన్నీ ప్రధాన పత్రికలలో కనీసం నలుగురి నుండి ఐదారు మంది వరకు పనిచేస్తున్నారు.అదేవిదంగా ఎల్ బీ నగర్ నియోజకవర్గం సరూర్ నగర్ మండలం లో మేజర్ భాగం కాగా ఇక్కడ అన్నీ పెద్ద పత్రికలలో నాలుగు నుండి 7 మంది వరకు పనిచేస్తున్నారు. ఇప్పటికే వీరంతా అక్రీడేషన్ కార్డులు కలిగి ఉన్నారు.తాజాగా మండలానికి ఒక్క కార్డు నింబంధన తో వీరికి అన్యాయం జరిగే అవకాశం ఉంది.అదేవిధమైన పరిస్థితి రాజేంద్ర నగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గములోని జీహెచ్ఎంసి పరిధిలో నెలకొంది.పనిచేస్తున్నవారిలో ఒక్కరికి మాత్రమే అక్రిడిటేషన్ వస్తే మిగితావారి పరిస్థితి ఏంటనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. గత పది సంవత్సరాలుగా అర్బన్ మండలాలో ప్రధాన పత్రికలలో పనిచేస్తున్నప్రతి జర్నలిస్టు అక్రిటిడేషన్ కలిగి ఉన్నారు. మునుముందు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అక్రిడిటేషన్‌నతో ముడిపడి ఉండటం వల్ల జర్నలిజం వృత్తిని నమ్ముకొని ఉన్నవారు తీవ్ర ఆందోళనకు చెందుతున్నారని ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని నాయకులు కోరారు.



మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న టియుడబ్ల్యూజే నాయకులు కే శ్రీకాంత్ రెడ్డి(రాష్ట్ర కార్యదర్శి) ఎం.డీ సలీమ్ పాషా(రంగారెడ్డి జిల్లాఅధ్యక్షుడు) ,మేకల సత్యనారాయణ(కార్యదర్శి)

## ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది



బోడుప్పల్ లో కుబేర ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి గడ్డం వివేక్, జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్.

### మంత్రి గడ్డం వివేక్..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ సర్కిల్ ) డిసెంబర్ 28 ( నమస్తే ఉదయం ):- రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ అన్నారు. ఆదివారం జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఏర్పాటు చేసిన కుబేర ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివ ృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థల ప్రారంభంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. యువత ఉపాధి రంగాల్లో రాణించడం వలన ప్రాంత ఆర్థికాభివ ృద్ధికి దోహదపడుతుందని వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విధంగా ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహణ ఉండాలని నిర్వాహకులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్, మాజీ కార్పొరేటర్ లు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం రాజేంద్రనగర్‌లోనే ఉండాలి

బుద్వేల్ , డిసెంబరు 28(నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ పేరు తో ఏర్పాటైన రాజేంద్రనగర్ సర్కిల్, రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయాలు రాజేంద్రనగర్ లో ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. గ్రేటర్ అధికారులు డివిజన్ల విభజన, డివిజన్ కార్యాలయాల ఏర్పాటు చేసిన నోటిఫికేషన్ లో రాజేంద్రనగర్ లోనే నూతనంగా ఏర్పాటు చేసిన రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయం, రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఉంటుందని విడుదల చేసారు. అయితే రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు మాత్రం కిస్మత్పూర్ లో గతంలో నిర్మించిన కార్యాలయం విశాలంగా ఉందని అక్కడ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం తో పాటు జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేద్దాం అని శనివారం అక్కడనే సమావేశాలు నిర్వహించారు. అలా చేయకూడదని మెజారిటీ ప్రజలు గుర్తు చేస్తున్నారు. రాజేంద్రనగర్ పేరుతో నియోజకవర్గం ఉం దని, మండలం ఉందని, రాజేంద్రనగర్ సర్కిల్ కూడా ఉందని అంటున్నారు. రాజేంద్రనగర్ లో అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని ఇక్కడనే రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఉ ఒడాలని కోరుతున్నారు.

**గతంలోనూ అన్యాయమే :**

రాజేంద్రనగర్ పేరుతో గతంలో మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను స్థానిక ప్రజా ప్రతినిధి పట్టుబట్టి శంషాబాద్ లో ఏర్పాటు చేసే ల చూశారు. నేడు శంషాబాద్ లో ఉన్న డిగ్రీ కళాశాల లో విద్యార్థులు చేరక అది ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతుంది. రాజేంద్రనగర్ కు మంజూరైన డిగ్రీ కళాశాలను శంషాబాద్ కు మార్చి అప్పట్లో రాజేంద్రనగర్ కు తీవ్ర అన్యాయం చేశారు. రాజేంద్రనగర్ డివిజన్ లో ఉన్న అత్తాపూర్ ఆర్టీఏ కార్యాలయం తో పాటు రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కార్యాలయాన్ని మణికొండకు మార్చారు. రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గచ్చిబౌళి లో నిర్మిస్తున్నారు. ఆ నిర్మాణం పూర్తయితే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కూడా గచ్చిబౌళి కి వెళ్లిపోతుంది. ఇప్పుడు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం కిస్మత్ పూర్ కు వెళితే రాజేంద్రనగర్ ప్రాంతానికి తీరని అన్యాయం చేసినట్లే అవుతుంది.



ఎం శ్రీనివాస్ యాదవ్



అప్పారెడ్డి గూడెం మాధవి

**రాజేంద్రనగర్ లోనే సర్కిల్ కార్యాలయం ఉండాలి : అప్పారెడ్డిగూడెం మాధవి, వార్డు కమిటీ మాజీ సభ్యురాలు :**

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ప్రస్తుతం ఉన్న రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలోనే ఉం డాలని రాజేంద్రనగర్ డివిజన్ వార్డు కమిటీ మాజీ సభ్యురాలు, కాంటేస్టెడ్ కార్పొరేటర్ అ ప్పారెడ్డిగూడెం మాధవి అన్నారు. భారత మొదటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ పేరుతో ఏర్పాటు అయిన రాజేంద్రనగర్ లో ఉండాల్సిన కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించడం బాధాకరం. గతంలో డిగ్రీ కళాశాలను శంషాబాద్ కు తీసుకువెళ్లి ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశరు. ఇప్పుడు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని కూడా కిస్మత్పూర్ కు మారుస్తామంటే మంచిది కాదు. అలా చేసిన వారు చరిత్ర లో మిగిలిపోతారు.

**రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని మార్చడం అన్యాయం : ఎం శ్రీనివాస్ యాదవ్, బవానీ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు**

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని కిస్మత్పూర్ కు మార్చాలనుకోవడం అన్యాయం. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదు. రాజేంద్రనగర్ లోనే రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాయలం, జోనల్ కార్యాలయాలు ఉండాలి. లేనట్లయితే రాజేంద్రనగర్ ఉనికి ని కోల్పోయే ప్రమాదం ఉంది. దీనిపై రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలందరు ఉద్యమించాలి. ఒక్కొక్కటిగా రాజేం ద్రనగర్ లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు రాజేంద్రనగర్ నుంచే తీసేస్తామనుకు ఉంటే అది క్రమించరాని విషయంగా ఉంటుందన్నారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, అధికారులు ఆలోచించి రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం రాజేంద్రనగర్ లోనే ఉ ంటుంది అని ప్రకటన చేయాలి.

# కాటేదాన్ పారిశ్రామిక వాడలో పారిశుధ్య సమస్యలు




రాజేంద్రనగర్, డిసెంబరు 28 (నమస్తే ఉదయం) : కాటేదాన్ పారిశ్రామిక వాడ లో పారిశుధ్య సమస్యతో పాటు కాలుష్య సమస్య తీవ్రంగా ఉంది. దీనిపై సంబందిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఉంది. కాలుష్య సమస్యలతో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. కాలుష్య వ్యర్థ జలాలు రోడ్లపైనే పారుతూ భూ గర్భజలాలు కలుషిత మవుతున్నాయి. మైలార్దేవుపల్లి నుంచి దుర్గానగర్ మీదుగా కాటేదాన్, పాత కర్నూల్ రోడ్డు వరకు ఫుట్ పాత్ లు లేకపోవడంతో పాదచారులు నడవడానికి చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ మార్గంలో ఫుట్ పాత్ లు నిర్మించాలి.

**కాటేదాన్ చౌరస్తా లో వేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఇతర ప్రాంతంలో ఏర్పాటు చేయాలి :**

కాటేదాన్ చౌరస్తా లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిరూపయోగంగా ఉంది. దాన్ని తొలగించి దానిని పాదచారులకు ఉపయోగంగా ఉండే మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఏర్పాటు చేయాలి. ఫుట్ పాత్ లు ఉన్న చోట అక్రమించుకుని దుకాణాలను ఏర్పాటు చేసుకున్న వారి దుకాణాలను తొలగించి పాదచారులు నడవడానికి అనుకూలంగా చేయాలి.

**చౌరస్తాల వద్ద ట్రాఫిక్ పోలీసులు వాహనాలను అపరాదు :**

ఆరాంఘర్ చౌరస్తా, శివరాంపల్లి చౌరస్తా, పీడీపీ చౌరస్తా ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఆపి చలాన్లు తనిఖీ చేస్తుండటంతో నిత్యం ట్రాఫిక్ జామ్ లు ఏర్పడుతున్నాయి.

చౌరస్తాలలో కాకుండ ఇతర ప్రాంతాలలో వాహనాలను ఆపి తనిఖీ లు చేస్తే బాగుంటుంది.

అదే విదంగా ప్రతి చౌరస్తాలో, బస్తీ కూడళ్ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఎక్కడ నుంచి ఎక్కడికి వెళుతుంది అనే వివరాలతో కూడిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల కొత బిగా వచ్చే వాహనదారులకు వారు చేరుకోవాల్సిన గమ్య స్థానాలకు వెళ్లడానికి అనుకూలంగా ఉం టుంది.

**నిత్యం ట్రాఫిక్ జామ్ లే :**

ఆరాంఘర్ చౌరస్తా, దుర్గానగర్ చౌరస్తా, పీడీపీ చౌరస్తా, హైదర్ గూడ ప్రాంతాలలో నిత్యం ట్రాఫిక్ జామ్ లు ఏర్పడుతున్నాయి. రోడ్లపైన ఆటోలు పార్కింగ్ చేయడం, చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం కారణంగా ప్రతి రోజు ఈ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. దీనిపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి : శేరి రాంరెడ్డి, సామాజిక కార్యకర్త :**

కాటేదాన్ పారిశ్రామిక వాడ పరిసరాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. మురుగునీరు రోడ్లపై పారకుండ చర్యలు తీసుకోవాలి. కాటేదాన్ చౌరస్తాలో నిరుపయోగంగా ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జిని తీసివేసి మైలార్దేవుపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయాలి. ప్రతి చౌరస్తా, బస్తీలు ఉన్న ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ జామ్ లు కాకుండ పోలీసులు చర్యలు తీసుకోవాలి. చౌరస్తాలలో వాహనాలను ఆపకుండ జాగ్రత్త పడాలి.



ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సులిగె వెంకటేశ్ నివాసంలో వీక్షిస్తున్న ఆ పార్టీ నాయకులు ఎం కొమ రయ్య, జయానందరెడ్డి, పెంటల శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బి. భరత్, జి వేణు, రాకేశ్, నిఖిల్, సులిగె అభిరామ్ తదిరతులు

- బుద్వేల్, నమస్తే ఉదయం.

## ప్లాస్టిక్ దాణా ఫ్యాక్టరీలో మంటలు



బుద్వేల్, డిసెంబరు 28 (నమస్తే ఉదయం) : కాటేదాన్ డివిజన్ టాటా నగర్ ప్రాంతంలో ఆదివారం ఉదయం ఓ ప్లాస్టిక్ దాణా ఫ్యాక్టరీ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంబవించింది. ఈ ప్రమాదంలో ఫ్యాక్టరీ లో ఉన్న సుమారు నాలుగు లక్షల విలువ చేసే ప్లాస్టిక్ దాణా పూర్తిగా కాలిపోయింది. ఆదివారం కావడంతో ఫ్యాక్టరీలో ఎవరు లేరు. చూసిన స్థానికులు రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించడంతో వారు వెళ్లి మం టలను ఆర్పివేశారు. మైలార్దేవుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఐఐఆర్ఆర్‌లో ఇక మీదట ప్లాస్టిక్ నిషేధం



బుద్వేల్, డిసెంబరు 28 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని భారతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) లో ఇక మీదట ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నట్లు ఆ సంస్థ సంచాలకులు డాక్టర్ శీతాంశుకుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్ అనంత, డాక్టర్ జ్యోతి భద్రి, డాక్టర్ సతీష్ చౌహాన్ లు తెలిపారు. స్వచ్ఛతా పక్వాడ కార్యక్రమంలో బాగంగా ఆదివారం సంస్థ ఆవరణలో పడి ఉన్న ప్లాస్టిక్ కవర్లను, బాటిళ్లను ఏరివేశారు. ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. అనేక రకాలైన అనారోగ్య సమస్యలు కూడా ప్లాస్టిక్ వల్ల ఏర్పడుతాయన్నారు. ప్రజలలో ప్లాస్టిక్ నిషేదం పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

## దేశంలోనే అతి పెద్ద విషాద ఘటనలో 6 నెలల తర్వాత సిగాచి పరిశ్రమ సీఈవో అరెస్ట్ !



పటాన్ చెరు,డిసెంబర్ 28 (నమస్తే ఉదయం): పాశమైలారం సిగాచీ ఇండస్ట్రీస్ యూనిట్‌లో జరిగిన భారీ పేలుడు ఘటనలో ఎట్టకేలకు ఆ సంస్థ ఉన్నతాధికారులపై చట్టపరమైన చర్యలు మొదలయ్యాయి. ఈ కేసులో ఆరు నెలల ర్వాత సీఈఓను అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడిగా ఉన్న సంస్థ సీఈఓ అమిత్ రాజ్ ను సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని బీడీఎల్ భానూరు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. జూన్ నెలలో జరిగిన ఈ ప్రమాదంపై ఇన్నాళ్లూ మౌనంగా ఉన్న యంత్రాంగం, హైకోర్టు తీవ్రస్థాయిలో మందలించడంతో ఒక్కసారిగా వేగం పెంచింది.జూన్ నెలలో పాశమైలారం లోని సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో 54 మంది చనిపోయారు. ఈ ప్రమాదం తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ఘోరమైన పారిశ్రామిక విపత్తుల్లో ఒకటిగా నిలిచింది. పేలుడు ధాటికి మూడంతస్తుల భవనం కుప్పకూలిపోయింది. లోపల పని చేస్తున్న కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. చనిపోయినారిలో 8 మంది ఆచూకీ నేటికీ లభించలేదు. ఈ కేసులో ఆరు నెలల పాటు ఎటువంటి అరెస్టులు జరగకపోవడంపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కంపెనీ విని( వైస్ ప్రెసిడెంట్ )ఈ ప్రమాదంలో చనిపోయినంత మాత్రాన, యాజమాన్యంలోని ఇతరులను ఎలా వదిలేస్తారని హైకోర్టు కోర్టు పోలీసులను నిలదీసింది. విచారణాధికారి స్వయంగా కోర్టుకు హాజరు కావాలని, ఇన్వెస్టిగేషన్‌లో పురోగతి లేకపోతే కోర్టు పర్యవేక్షణలోనే విచారణ జరిపిస్తామని హెచ్చరించింది. ఈ ఒత్తిడితోనే పోలీసులు సీఈఓ అరెస్టుకు సిద్ధమయ్యారు. బాధితులకు పూర్తి స్థాయిలో పరిహారం అందేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చట్టాలు తేవాలని హైకోర్టు ఆదేశించింది. ఇదిలా ఉండగా ఇప్పటికీ బాధితులకు పరిహారం పూర్తి స్థాయిలో అందలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకూ ఈ విషయంపై అధికారికంగా ధృవీకరణ లేకపోవడం విశేషం.



## జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

పటాన్ చెరు, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం): కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాను ఎగురవేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు ప్రభుత్వ పరమైన సంస్థలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అనేకమంది మహనీయుల సంకల్పంతో ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. స్వాతంత్ర పోరాటంలో దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర ఎనలేనిదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, మాజీ ఎంపిటిసి జనాబాయి,మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్, ఉప సర్పంచ్ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిత్య పూలమాల కార్యక్రమంలో పాల్గొన్న. అగ్నివీర్..

## అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగించాలి: అగ్నివీర్..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) డిసెంబర్ 28 ( నమస్తే ఉదయం ):- ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగించాలని అగ్నివిర్ అన్నారు. ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి 246 వ వారం నిత్య పూలమాల నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలగం సాయి చరణ్, ఇండియన్ ఆర్మీ, అగ్ని వీర్, పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి తండ్రుల కృషి ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ వారి ప్రోత్సాహం తో ఇండియన్ ఆర్మీ లో అగ్నివీర్ జాయిన్ అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిత్యపూలమాల కార్యక్రమం లో అత్యంత చురుకుగా పాల్గొంటూ, స్వయం కృషితో, ప్రబుద్ధ భారత్ ప్రోత్సాహంతో భారత సైన్యంలో 6 నెలల శిక్షణ పూర్తిచేసుకొని మళ్లీ భారత సైన్యంలో అగ్నివీర్‌గా చేకుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ నిత్యపూలమాల కార్యక్రమం లో పాలుగొంటూ. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశానికి రాజ్యాంగం రాసి ఎంతో మేలు చేశారని చెప్పారు. అపుడే నేను కూడా భారత దేశానికి కోసం పని చేయాలని అనుకుంటున్నాను, నను చిన్ననాటి నుండి చదివించి ప్రయోజనకుడిని చేసిన నా తల్లి తండ్రులకు, అన్నకు నా స్నేహితులందరికి ప్రబుద్ధ భారతం సభ్యులకీ అంధరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రబుద్ధ భారత్ అద్వర్యంలో భారతసైన్యంలో (అగ్నివీర్), పఠాన్‌కోట్, పంజాబ్) శిక్షణ పూర్తి చేసుకున్న జలగం సాయిచరణ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మేకల దాస్(అంబెడ్కర్ సంఘము), డా. మీసాల మల్లేష్ (ఎమ్ఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు), ముత్యాల్ యాదవ్ (మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ), కే.నర్సింగ్ రావు, మీసాల రాజేష్ కుమార్(ఎస్సి సెల్, బిఆర్ఎస్, పోచారం మున్సిపాలిటీ), జలగం యాదగిరి, రేణుక, యాకయ్య, అనిల్, కడప రవి, జి. అంజయ్య, బాలనగరం గణేష్ గౌడ్, బాలనగరం సురేష్ గౌడ్, కృష్ణం రాజు, సి.ఆనంద్(మాజీ వార్డ్ సభ్యులు , మర్పల్లిగూడ గ్రామం), వై నవీన్ చంద్ర, యెల్లేష్, సి ఉపేందర్, జె అఖిల్, జి ప్రవీణ్, విన్ను, ఆదర్శ్, కె యాకూబ్, దర్శనం సత్య ఆర్ట్స్, యాకేశ్, ఈ.విష్ణువర్ధన్, డి.భరత్, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ హాయంలోనే దేశం అన్ని రంగాల్లో ప్రగతి: పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్

## అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ 141వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

పటాన్ చెరు, డిసెంబర్ 28(నమస్తే ఉదయం) కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ 141వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిహెచ్ఎంసి డివిజన్లు 270, 271 లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దండు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు పార్టీ చరిత్ర, ఆశయాలపై నాయకులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలోభ్రమరాంబిక మల్లికార్జున టెంపుల్ చైర్మన్ భైసా సుధాకర్ యాదవ్, టెంపుల్ డైరెక్టర్లు లిమల్లేష్ యాదవ్, ఎల్వర్తి మల్లేష్ , ఆత్మ కమిటీ డైరెక్టర్లు మన్నె రవీందర్, బిక్షపతి, యూత్ ప్రెసిడెంట్స్ లినవీన్ ముదిరాజ్, నరేష్ యాదవ్, ఆదిత్య రెడ్డి,ఎఐపిసి జిల్లా అధ్యక్షులు సైదిరెడ్డి ,మాజీ వార్డు సభ్యులు గోపాల్ రెడ్డి, ప్రకాశ్,ముఖ్య కార్యకర్తలు బిల్లే శ్రీనివాస్ యాదవ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ు


## కాంగ్రెస్ తోనే దేశ ప్రగతి, పేద ప్రజల సంక్షేమం:బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్


### నేరడిగొండ మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



నేరడిగొండ మండల ప్రతినిధి, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ హయాంలోనే దేశ ప్రగతి, పేద ప్రజల సంక్షేమం లభిస్తుందని బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండా ఎగరవేసి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ మాట్లాడుతూ.దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయే – అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయేనని ఆయన పేర్కొన్నారు ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వాన్ని విజయవంతంగా నడుపుతున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నీరు గార్చాలని బీజేపీ కుట్ర





మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లో గాంధీ పేరు తొలగింపు వ్యతిరేకంగా ఇచ్చోడ మండలం కేంద్రంలో నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి


ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28(నమస్తే ఉదయం) ఎన్నో ఉద్యమాల ఫలితంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని ఉపాధి హామీ పథకం అమలు బాధ్యతల నుంచి కేంద్రం పక్కకు జరగాలని కుట్ర చేస్తుందని ఏఎంసి చైర్మన్ సత్యవతి కోటేశ్వర్ ఆరోపించారు. ఆదివారం ఇచ్చోడ మండలం కేంద్రంలోని అంబెడ్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి గాంధీ చిత్ర పటా లతో నిరసన తెలిపిన ఏఎంసి చైర్మన్ సత్యవతి కోటేశ్వర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఈ పథకాన్ని నీరు గార్చాలని బీజేపీ కుట్ర చేస్తుందని నల్లధనం తీసుకొచ్చి దేశంలోని ప్రతి వ్యక్తి అకౌంట్లో పదిహేను లక్షల రూపాయలు ఇస్తాను అని చెప్పిన మోడీ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా దేశ సంపదను అంబానీ అదానికి దోచిపెడుతున్నారని గ్రామంలోని పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకం లాంటి పథకాలను దెబ్బతీస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచులు మిశ్రం దేవరావు, షేక్ యూసుఫ్, కాల రవి నర్వడే గణపతి, ఏఎంసి వైస్, చైర్మన్ చవాన్ శేషారావు, బోథ్ నియోజవర్గ మైనార్టీ చైర్మన్ మొహమ్మద్ ముస్తఫా, ఉప సర్పంచ్లు షేక్ అజీమ్ సుల్తాన్, పంజాబ్ రావు, విష్ణు, ఆత్మ డైరెక్టర్ గౌస్,ఆత్మ డైరెక్టర్ కదం శివ, ఇచ్చోడ మండల్ మైనార్టీ చైర్మన్ షేక్ రషీద్, ఇచ్చోడ మండల్ ఎస్సీ సెల్ చైర్మన్ గోవర్ధన్, ఏఎంసి డైరెక్టర్ దూదేరాం,మాజీ ఉప సర్పంచ్ షేక్ మహబూబ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ కదా శివాజీ సీనియర్ నాయకులు షఫీ అహ్మద్, మాజీ సర్పంచ్ షేక్ షబ్బీర్ సీనియర్ నాయకులు మునేశ్వర్ కోటేష్, మధుకర్, మజీద్ ఖాన్,షేక్ సాదిక్, యూత్ నాయకులు సయ్యద్ నూర్షత్ నడికుంట ఆశన్న వెంకట్ రెడ్డి భూతి లక్ష్మణ్ బొజ్జ రవి షేక్ వహీద్ షేక్ జహీర్ సంగెం రమేష్ మేస్రం రెడ్డి,షేక్ ఖాయం గతదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే వారికే భీ ఫారాలు అందిస్తాం

### బంగ్లాలో కూర్చొని రాజకీయాలు చేస్తామంటే సహించబోము

### డీసీసీ జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి






గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (నమస్తే ఉదయం)రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు 'బి-ఫారాలు' (బీ-ఫామ్స్) ఇచ్చే అధికారం తనకే ఉందని, అభ్యర్థుల ఎంపికలో తన నిర్ణయమే తుది నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్షుడిగా అభ్యర్థులకు బీ-ఫారాలు ఇచ్చేది నేనే అని డీసీసీ అధ్యక్షుడు మలిచేటి రాజీవ్ రెడ్డి ఖరాఖండిగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం గద్వాలలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉందని తనపై నమ్మకంతోనే డీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టారని, డీసీసీ అధ్యక్ష పదవీబాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నాని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కౌన్సిలర్ నుండి జడ్పీటీసీ వరకు ప్రతి స్థానం కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమేనని, అందరూ సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్, ఎంపిటిసీ, జెడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 'బి-ఫారాలను' తానే స్వయంగా పంపిణీ చేస్తానని రాజీవ్ రెడ్డి స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపికలో మరియు భీ ఫారాల పంపిణీలో పార్టీ అధ్యక్షుడి నిర్ణయమే అంతిమమని, అభ్యర్థులు నేరుగా తన కార్యాలయానికి వచ్చి వీటిని తీసుకోవాలని ఆయన సూచించారు. బంగ్లాలో కూర్చుని రాజకీయాలు చేస్తానంటే స్థానిక సంస్థ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వరని, పార్టీ కోసం కలిసి పని చేసే వారికే భీ ఫారాలు అందేలా కృషి చేస్తానన్నారు. ఒకవేళ ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఢిల్లీ నుంచి గల్లీ దాక ఎక్కడైన ఫిర్యాదు చేసుకోవచ్చు అని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నడవాలంటే తన పద్ధతిలోనే నడవాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, సమస్యలు ఉంటే కాంగ్రెస్ కార్యకర్తలే కాకుండా ఏ పార్టీ వారైనా తనను కలవడానికి రావచ్చని ఆయన స్పష్టం చేశారు. భారతీయుల ఆత్మగౌరవం కోసమే కాంగ్రెస్ పార్టీ పుట్టిందని, తాను తన విలువను అలాగే తన కార్యకర్తల విలువను ఎప్పుడూ తగ్గించుకోనని ఆయన అన్నారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని, తనను ఏఐసిసి నియమించిందని, తనపై ఏ చర్య తీసుకోవాలన్నా ఏఐసీసీ పెద్దలే నిర్ణయం తీసుకుంటారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు తెలియకుండా కొందరు నాయకులు పిచ్చిపిచ్చిగా మాట్లాడితే పరిణామాలు చాలా సీరియస్‌గా ఉంటాయని ఆయన హెచ్చరించారు.క్రమశిక్షణ ,ఐక్యత కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, ఎవరి కోసమో పార్టీ కార్యక్రమాలు ఆగవని, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. కానీ ఎవరైనా క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో ప్రస్తుతం ఉన్నది అసలైన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇదే అని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా వేరే చోట వ్యక్తిగత పేర్లతో కాంగ్రెస్ కార్యాలయాలు నడిపితే వారికి షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ కార్యక్రమాలకు రావడానికి ప్రత్యేక ఆహ్వానాలు అవసరం లేదని మీడియా లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందితే దాన్నే ఆహ్వానంగా భావించి రావాలని ఆయన కోరారు. ఏఐసీసి అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి వంటి అగ్ర నాయకుల నాయకత్వంలో పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్నామని, చిన్న వయసులోనే తనకు బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమర్థవంతంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జీ వెంకటేష్, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, రమేష్ నాయుడు, నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## సూపర్ స్మాష్ లీగ్ క్రికెట్ విజేత రఘు అవెంజర్స్..

### రన్నర్ గా డి.ఆర్.శ్రీహర్ష వారియర్స్...

### విజేతలకు బహుమతులు అందజేసిన...

### టియూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డి.శ్యామ్..

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28(నమస్తే ఉదయం)ధరూర్ మండల కేంద్రంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన సూపర్ స్మాష్ లీగ్ క్రికెట్ విజేత రఘు అవెంజర్స్..రన్నర్ గా డి.ఆర్.శ్రీహర్ష వారియర్స్,మూడవ బహుమతి రామిరెడ్డి ఎలెవెన్ నిలిచిన టీమ్ లకు టియూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డి.శ్యామ్ సీల్డ్ నగదు బహుమతులు అందజేసినారు..మొదటి ప్రైజ్ మానీ డి.ఆర్.విజయ్ కుమార్ 30వేలు-రెండవ ప్రైజ్ 20 వేలు డి.శ్యామ్,విన్నర్,రన్నర్ బహుమతులు ఎండి.నౌషాద్ ఇవ్వడం జరిగింది.... మ్యాన్ ఆఫ్ ద సీరీస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ బహుమతులు అందజేసినారు.. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు జిల్లా అధ్యక్షుడు డి.వెంకటన్న, డి.ఆర్.శ్రీహర్ష,రాజారెడ్డి, డి.వై.రాజు,ధరూర్ రవి,సత్యన్న, మల్దకల్, బుచ్చన్న,భారత్ తదితరులు ఉన్నారు.



జెండా ఎగురావేసిన కాంగ్రెస్ నాయకులు

## కొమురవెల్లిలో ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28(నమస్తే ఉదయం): జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆదేశానుసారం కొమురవెల్లి మండల కేంద్రంలో కొమురవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ మెరుగు కృష్ణ, మండల వైస్ ప్రెసిడెంట్ లింగంపల్లి శ్రీనివాస్, కార్యదర్శులు సార్ల లింగం, స్వాములపల్లి రమేష్, శెట్టిపల్లి విజేందర్ , కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుపుల రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరుపుల కృష్ణ, అయినాపూర్ ఉప సర్పంచ్ మల్లం శీను, రసులాబాద్ గ్రామ అధ్యక్షుడు జనగాం శ్రీకాంత్, చెరుకు రమణారెడ్డి, ముత్యం అంజయ్య, ముత్యం నర్సింలు, పుట్ట కనకరాజు, కంకణాల దుర్గయ్య, మల్లం శేఖర్, కోల్ బాయ్ కనకయ్య, గీస లింగం, రామ్ సాగర్ రాములు, లింగంపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ను ఆవిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

## నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28(నమస్తే ఉదయం): జనగామ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ పట్టణ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఆదివారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రేమలత రెడ్డి, జనగామ పట్టణ బిఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రటరీ జయా శ్రీశైలం, యూత్ నాయకులు సానిక శ్రీను, చెన్నూరి వంశీ, ఇరుగు సిద్ధులు, కన్నారపు వంశీ, నక్క రవి తదితరులు పాల్గొన్నారు.



డీసీసీ కార్యాలయం లో జెండా ఎగురావేసిన ధన్వంతి లకావత్

## జనగామ డీసీసీ కార్యాలయం ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ ఆధ్వర్యంలో

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28(నమస్తే ఉదయం): కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్స్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బైకని లింగం యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, డీసీసీ కమిటీ ఏర్పాటు ప్రక్రియపై జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, సీనియర్ కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ధన్వంతి లకావత్ మాట్లాడుతూ, "దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, పేదల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు పోరాడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ"... 141 ఏళ్ల సుదీర చరిత్ర కలిగిన ఈ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గర్వకారణం అని తెలిపారు. పీసీసీ నుండి వచ్చిన ఆదేశాల ప్రకారం, ఎలాంటి తారతమ్యాలు లేకుండా, పూర్తి పారదర్శకతతో, ప్రజాస్వామ్య పద్ధతిలో డీసీసీ కమిటీ ఎన్నికలు నిర్వహించబడతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి, రాబోయే రాజకీయ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక పక్ష నేత స్వర్గీయ పిజేఆర్ : నీలం మధు ముదిరాజ్



పి జె ఆర్ వర్ధంతి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నీలం మధు

పటాన్ చెరు, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం) కార్మిక సంఘం నాయకుడిగా కార్మికుల పక్షాన నిరంతరం పోరాడిన వ్యక్తి మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పిజేఆర్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పీజేఆర్ వర్ధంతి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ జీటీఎన్ టెక్స్ టైల్స్ ఆవరణలో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు, పరిశ్రమ కార్మికులతో కలిసి పూలమాల వేసి ఘన ఆయనకు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యునిగా, సీఎల్పీ నాయకుడిగా పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని అంతే కాకుండా కార్మికుల తరఫున పోరాడే వ్యక్తిగా కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు, ప్రతి ఒక్కరికీ అండగా ఉంటూ ప్రజాప్రతినిధిగా ఎన్నో సేవలు అందించారని ఆయన గుర్తుచేశారు. అలాంటి మహనీయుడిని మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగాలని, ఎంతోమంది వస్తుంటారు కానీ గుర్తుండేవారు కొంతమందే అని అలాంటి వ్యక్తుల్లో పిజేఆర్ ఒకరని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీటీఎన్ పరిశ్రమ కు చెందిన అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, అజ్జు, ముత్తంగి అశోక్,గోపాల్, గౌరీ శంకర్, అనిల్ కుమార్, కరణ్, సుంకరి యాదయ్య, జీటీఎన్ కార్మికులు, కార్మిక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పిజేఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి



కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేస్తున్న గద్వాల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సరిత



కాంగ్రెస్ పార్టీలో వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

### మాజీ జెడ్ పి చైర్మన్ సరిత

కాంగ్రెస్ పార్టీ జెండా ని ఆవిష్కరించిన మాజీ జెడ్పి మాజీ చైర్ పర్సన్ గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28(నమస్తే ఉదయం)కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం గద్వాల్‌లోని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత నివాసం నందు కాంగ్రెస్ పార్టీ జెండా మాజీ జెడ్పీ చైర్ పర్సన్,నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఆవిష్కరించారు. అనంతరం పార్టీ గద్వాల పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ మరియు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రైతు భరోసా, మహిళల సంక్షేమం, పేదల నివాసం, సామాజిక భద్రతా పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, బాధ్యతతో పాటు ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను పరిష్కరించే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే రాజకీయాల లక్ష్యమని, అధికారానికి కాదు ప్రజల సేవకే కాంగ్రెస్ పార్టీ అంకితమై ఉందని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలంటే నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామం లో ప్రజల మధ్య ఉండి పార్టీ విధానాలను వివరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ అధ్యక్షుడు, తాజా మాజీ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, నూతన సార్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై బొల్లారంలో కాంగ్రెస్ నిరసన

పటాన్ చెరు, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం): పేదలు, గ్రామీణ కూలీలకు భరోసాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ పేరు తొలగించడం పై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆదివారం బొల్లారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు గాంధీ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించి పీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేదలు, కూలీలకు ఉపాధి హామీ పథకం భరోసాగా ఉండేది అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే గాంధీ పేరు మార్పుతో కుట్ర పన్నిందన్నారు. కేంద్రం వైఖరిని అడుగడుగున ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్లరు గోపాలమ్మ, చంద్రయ్య, నర్సింహారాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, చంద్రారెడ్డి, రాజ్ గోపాల్, చక్రపాణి, మాజీ వార్డు సభ్యుడు భాస్కర్, నరేందర్, సత్యనారాయణ, ధర్మరావు, శేఖర్, రాజు, వెంకట్, శీను, లఖన్, దిగంబర్, యువజన నాయకులు బషీర్, శంకర్,శీను,ఇమ్రాన్, నవీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో భాజపా చేపడుతున్న అభివృద్ధికి యువత చేరికలే నిదర్శనం: ఎమ్మెల్సీ అంజిరెడ్డి

### జిన్నారం బిజెపిలో యువత చేరికలు

పటాన్ చెరు, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం): దేశంలో భాజపా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన యువత పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్సీ అంజిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సమక్షంలో జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలోజిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి గొల్లగూడెం ప్రాంతాల నుండి భారీ ఎత్తున బిజెపి లో యువకులు చేరారు. వేణు యాదవ్ సాయి యాదవ్ కొండా వెంకట్ నరేష్ యాదవ్ సందీప్ యాదవ్ కిషోర్ యాదవ్ గౌరీ రాహుల్ యాదవ్ ఏ సాయి యాదవ్ వినోద్ బోయిని సతీష్ యాదవ్ కొండ రాకేష్ మహేష్ జి సాయి యాదవ్ అరుణ్ యాదవ్ వంశి యాదవ్ రాకేష్ యాదవ్ శీను అభిలాష్ సాయిరాం యాదవ్ సునీల్ పృథ్వీ సాయిబోయిని కార్తీక్, వినోద్, నవీన్, విక్కీలు కండువా కప్పుకుని బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరి రాజశేఖర్ రెడ్డి బొల్లారం మున్సిపల్ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి జిన్నా మండల ప్రధాన కార్యదర్శి రమణ సింగ్, కాజిపల్లి సీనియర్ నాయకులు కొండ రాజు, గడ్డం ఆంజనేయులు ఆకుల రాము భాను ప్రసాద్ బూత్ అధ్యక్షులు నరసింహ వికాస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు : ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### తెల్లాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

పటాన్ చెరు, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం): సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం జాతరలో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలని,మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలితా సోమిరెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, రాగం దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, కురుమ సంఘం నాయకులు, భక్తులు తదితరులు హాజరయ్యారు.

## ఫిలిం ఛాంబర్‌లో జరిగిన ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్న మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

బాలానగర్, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం) తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ లో తెలంగాణ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఎలక్షన్స్ ఆదివారం నిర్వహించారు. ఈ ఎలక్షన్ లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు, సినీ నిర్మాత మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.





ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం.

## జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం కండి:వజ్రేష్ యాదవ్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ నియోజకవర్గం ) డిసెంబర్ 28 ( నమస్తే ఉదయం ) ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లే అవుట్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లతో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పార్టీ నియమాలకు కట్టుబడి పనిచేసిన వారికి మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. త్వరలోనే పార్టీ జిల్లా కమిటీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. పార్టీలో మొదటి నుంచి పని చేస్తున్నవారికి పదవులలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి టీపీసీసీ పరిశీలకులుగా దుర్గం భాస్కర్ ,జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి , చల్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి , కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్, కాప్రా డివిజన్ అధ్యక్షులు,నాగ శేషు, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కే శెట్టి ప్రసాద్, చెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు సింగి రెడ్డి వెంకట్ రెడ్డి మీర్పెట్ హెచ్ బి కాలనీ అధ్యక్షులు పోలేపాక అంజయ్య, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పరా సాయి కిరణ్ గౌడ్, నాచారం డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్, చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు జి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగించాలి: అగ్నివీర్..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) డిసెంబర్ 28 ( నమస్తే ఉదయం ):- ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగించాలని అగ్నివిర్ అన్నారు. ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి 246 వ వారం నిత్య పూలమాల నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలగం సాయి చరణ్, ఇండియన్ ఆర్మీ, అగ్ని వీర్, పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తల్లి తండ్రుల కృషి ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ వారి ప్రోత్సాహం తో ఇండియన్ ఆర్మీ లో అగ్నివీర్ జాయిన్ అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిత్యపూలమాల కార్యక్రమం లో అత్యంత చురుకుగా పాల్గొంటూ, స్వయం కృషితో, ప్రబుద్ధ భారత్ ప్రోత్సాహంతో భారత సైన్యంలో 6 నెలల శిక్షణ పూర్తిచేసుకొని మళ్లీ భారత సైన్యంలో అగ్నివీర్‌గా చేకుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ నిత్యపూలమాల కార్యక్రమం లో పాలుగొంటూ. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశానికి రాజ్యాంగం రాసి ఎంతో మేలు చేశారని చెప్పారు. అపుడే నేను కూడా భారత దేశానికి కోసం పని చేయాలని అనుకుంటున్నాను, నను చిన్ననాటి నుండి చదివించి ప్రయోజనకుడిని చేసిన నా తల్లి తండ్రులకు, అన్నకు నా స్నేహితులందరికి ప్రబుద్ధ భారతం సబ్యులకీ అంధరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రబుద్ధ భారత్ అద్వర్యంలో భారతసైన్యంలో (అగ్నివీర్), పఠాన్‌కోట్, పంజాబ్) శిక్షణ పూర్తి చేసుకున్న జలగం సాయిచరణ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మేకల దాస్(అంబెద్కర్ సంఘము), డా. మీసాల మల్లేష్ (ఎమ్ఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు), ముత్యాల్ యాదవ్ (మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ), కే.నర్సింగ్ రావు, మీసాల రాజేష్ కుమార్(ఎస్సి సెల్, బిఆర్ఎస్, పోచారం మున్సిపాలిటీ), జలగం యాదగిరి, రేణుక, యాకయ్య, అనిల్, కడప రవి, జి. అంజయ్య, బాలనగరం గణేష్ గౌడ్, బాలనగరం సురేష్ గౌడ్, కృష్ణం రాజు, సి.ఆనంద్(మాజీ వార్డ్ సభ్యులు , మర్పల్లిగూడ (గ్రామం), వై నవీన్ చంద్ర, యెల్లేష్, సి ఉపేందర్, జె అఖిల్, జి ప్రవీణ్, విన్ను, ఆదర్శ్, కె యాకూబ్, దర్శనం సత్య ఆర్ట్స్, యాకేశ్, ఈ.విష్ణువర్ధన్, డి.భరత్, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవ అందించడమే ఎస్ ఎస్ ఫౌండేషన్ ఆశయం:

### నీరుడు శేఖర్ ముదిరాజ్

### సేవాలాల్ మందిర నిర్మాణానికి విరాళం అందజేసిన ఎస్.ఎస్ ఫౌండేషన్

బండ్లగూడ, డిసెంబర్ 28(నమస్తే ఉదయం) కిస్మత్పూర్ డివిజన్ పరిధిలోని లంబాడి తాండ లో నిర్మిస్తున్న సేవాలాల్ మందిరానికి గ్రానైట్ తోపాటు స్లాబ్ నిర్మాణానికి కావలసిన స్టీల్ అందించేందుకు కిస్మత్పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యుడు నీరుడు శేఖర్ ముదిరాజ్ ముందుకు వచ్చారు. ఆదివారం సేవాలాల్ మందిర నిర్వాహకులు శేఖర్ ముదిరాజ్ నూ ఆయన నివాసంలో కలిసి దేవాలయ నిర్మాణ విషయాలు వివరించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి సహకరించాలని కోరడంతో ఎస్.ఎస్ ఫౌండేషన్ తరపున మందిర నిర్మాణానికి వేస్తున్న స్లాబ్ కు కావలసిన స్టిల్ తో పాటు మందిరంలో గ్రానైట్ అందించేందుకు అంగీకరించారు. ఆదివారం నీరుడు శేఖర్ ముదిరాజ్ కుమారుడు నీరుడు దీపక్ ముదిరాజ్ జన్మదినశీ కావడంతో ఆయన చేతుల మీదుగా విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ... దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. లంబడి తండా కు చెందిన వారంతా ఏకమై దేవాలయ నిర్మాణ్నానికి పూనుకోవడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ ను దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ జెండా ఎగురావేస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

## 141 ఏళ్ల కాంగ్రెస్- సేవ, త్యాగం, ప్రజాస్వామ్యానికి అంకితం

### కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28(నమస్తే ఉదయం): దేశ స్వాతంత్ర్య సమరానికి ఊపిరి పోసి, రాజ్యాంగ విలువలకు కంచుకోటగా నిలిచిన ప్రజల పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం జనగామ నియోజకవర్గ ఇంచార్జి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందరరేగా ముఖ్య అతిథిగా జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందరరేగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 141 ఏళ్ల కాంగ్రెస్ చరిత్ర అనేది కేవలం గతం కాదూ అది మన అందరి బాధ్యత. పార్టీ అంటే పదవులు కాదు -- ప్రజల పక్షాన నిలబడే సంకల్పం. కాంగ్రెస్ అంటే నిన్న, నేడు, రేపు -- ప్రజాపాలనకే అంకితమైన ప్రయాణం. దేశానికి స్వాతంత్ర్యం మాత్రమే కాదు, ప్రజలకు హక్కులు కల్పించింది కాంగ్రెస్ పార్టీ. రాజ్యాంగానికి ప్రాణం పోసింది కాంగ్రెస్ పార్టీ." అని స్పష్టం చేశారు. అలాగే నేడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకొని, సమానత్వం -- న్యాయం -- అభివృద్ధి అనే మూడు స్తంభాలపై రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహరెడ్డి, జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, జనగామ, తరిగొప్పుల, నర్మెట్ట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, వగాలబోయిన యాదగిరి, రాజబోయిన లక్ష్మీనారాయణ, సర్పంచ్ లు చిర్ర సత్యనారాయణరెడ్డి, కర్రె పర్శ రాములు, కార్ల సరిత, అర్జుల మధుసూదన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బానోతు బన్సి నాయక్, బోట్ల నర్సింగరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మెడ శ్రీనివాస్, దిశా కమిటీ సభ్యులు బక్క శ్రీనివాస్, అలేటి సిద్దిరాములు, సాదం మధుసూదన్, మహేందర్, తుపాకుల రాములు, సిద్దులు, బిక్షపతి, చిన్న, నరేందర్, ప్రవీణ్, రఘు గౌడ్,రాజు, వివిధ మండలాల నాయకులు, వివిధ గ్రామాల,వార్డుల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అత్తాపూర్ రెడ్డి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల చేస్తున్న సంఘం ప్రతినిధులు

## సేవా దృక్పథమే రెడ్డి సామాజికం: అత్తాపూర్ రెడ్డి సంఘం అధ్యక్షులు గుమ్మడి భూపాల్ రెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం) సేవా దృక్పథమే రెడ్డి సామాజిక ప్రధాన సంకల్పమని అత్తాపూర్ రెడ్డి సంఘం అధ్యక్షులు గుమ్మడి భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం అత్తాపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధి, కమ్యూనిటీ భవనం నిర్మాణం తదితర ముఖ్య అంశాలపై చర్చించారు. అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు, సంఘ లక్ష్యాలపై సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన సభ్యులందరికీ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అత్తాపూర్ ప్రాంతంలోని రెడ్డి బంధువులందరూ సంఘంలో సభ్యులుగా చేరి సంఘ బలోపేతానికి సహకరించాలని సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుమ్మడి భూపాల్ రెడ్డి, కార్యదర్శి మంగళారాం గోవర్ధన్ రెడ్డి, కోశాధికారి పుల్లగుర్ల శ్రీకాంత్ రెడ్డితో పాటు డైరెక్టర్ల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తగా ఏర్పాటు చేసిన మూడు వ్యవసాయ కళాశాలలకు ఏఓ లను నియమించాలి : సామ అమృత్ రెడ్డి

బుద్వేల్, డిసెంబరు 28 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు వ్యవసాయ కళాశాల లకు పరిపాలనాధికారులు (ఏఓ) లను నియమించాలని తెలంగాణ యూనివర్శిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ సామ అమృత్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి నూతనంగా కొడంగల్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాలకు మూడు వ్యవసాయ కళాశాల లను మంజూరు చేసిందన్నారు. ఆ కళాశాలకు టీచింగ్ స్టాప్ లో ముగ్గురు అసోసియేట్ డీన్ లను నియమించి కళాశాలలను కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఒక్కోక్క కళాశాలకు నలబై మంది అధ్యాపకులు, 13 మంది బోధనేతర సిబ్బందిని నియమించుకోవచ్చని సూచించిందన్నారు. టీచింగ్ స్టాప్ ను నియమించుకున్న వర్శిటీ యాజమాన్యం నాన్ టీచింగ్ స్టాప్ ను మాత్రం నియమించలేదన్నారు. ఆ వ్యవసాయ కళాశాలలకు ముగ్గురు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఓ)లను వెంటనే నియమించాలన్నారు. వారి ద్వారానే బోధన, బోధనేతర సిబ్బందికి వేతనాలు, ఆర్థిక పరమైన లావాదేవీలు జరుగాల్సి ఉంటుందన్నారు. అలా కాకుండ అసోసియేట్ డీన్ లకే నిధులు డ్రా చేసుకునే అధికారాలు ఇచ్చి నాన్ టీచింగ్ పోస్టు పనులు కూడా వారి చేతనే చేయిస్తున్నారన్నారు. నాన్ టీచింగ్ సిబ్బంది పై ఎందుకంత చిన్న చూపు చూస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. డిసెంబరు 31 నాటికి డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) ని ప్రకటించి అర్హత ఉన్న నాన్ టీచింగ్ సిబ్బందికి నియామకాలు ఇవ్వాల్సి ఉం టుందని, అయితే ఇప్పటి వరకు డీపీసీ ని ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. విశ్వవిద్యాలయంలో నాలుగు పోస్టులు ఖాళీగా ఉండగా ఐదుగురు అర్హులైన సిబ్బంది ఉన్నారన్నారు. వాటిలో మూడు వ్యవసాయ కళాశాల లలో ఏఓ పోస్టులు, వర్శిటీ పరిపాలన కార్యాలయంలో ఒక అసిస్టెంట్ రిజిస్ట్రార్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. వెంటనే డీపీసీ ని ఏర్పాటు చేసిన ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733